క్లుప్తంగా

పరీక్షా సామగ్రి పంపిణీ


ఇలపర్రు జెడ్పీ పరీక్షా సామగ్రి పంపిణీ చేస్తున్న దృశ్యం

పెనుగొండ: మండలంలోని ఇలపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి పదో తరగతి పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన క్షత్రియ యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని పంపిణీ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివే సుమారు 3 వేల మందికి వీటిని అందిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఎగ్జామ్ కిట్స్ అందించిన క్షత్రియ యూత్ ఫెడరేషన్‌కు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రుల కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

వైభవంగా ఆచంటేశ్వరుని త్రిశూలోత్సవం


ఆచంటలో త్రిశూలోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

పెనుగొండ: మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆచంటేశ్వరునికి త్రిశూలోత్సవం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయం వద్ద పుష్కరిణిలో నిర్వహించిన త్రిశూలోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారికి ప్రత్యేక అభిషేకంలు నిర్వహించి, అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. మహాశివరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆలయం వద్ద డాక్టర్ జీవీ మాధవ శర్మ ఆధ్వర్యంలో 108 మంది మహిళలు సామూహిక లలిత, విష్ణు సహస్ర నామా పారాయణ నిర్వహించారు. మూడు గంటల పాటు నిర్వహించిన పారాయణలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారి ఆదిమూలం శ్రీను, ఉత్సవ కమిటీ ఛైర్మన్ గణేశ్వరరావులు బహుమతులను అందించారు.

బెల్ట్‌షాపు నిర్వాహకుడి అరెస్ట్

పాలకొల్లు సెంట్రల్: పట్టణ ఎక్సైజ్ అధికారులు పోడూరు మండలంలో తనిఖీలు చేయగా వేడంగి గ్రామంలో ఓ వ్యక్తి బెల్ట్ షాపు నిర్వహిస్తున్నట్లు గుర్తించామని ఎక్సైజ్ సీఐ మద్దాల శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం చేసిన తనిఖీల్లో చినబాబు అనే వ్యక్తి బెల్ట్ షాపు నిర్వహిస్తున్నాడని అతడి నుంచి ఆరు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని అన్నారు. బెల్ట్ షాపులు ఎవరు నిర్వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

విద్యుత్ వైర్లతో ఫైర్ సిబ్బందికి ఇక్కట్లు

- ప్రమాదకరంగానే విధుల నిర్వహణ
- ఆరు మండలాలకు ఒకటే ఫైర్ స్టేషన్

పాలకొల్లు సెంట్రల్: అగ్నిప్రమాదం సంభవించినప్పుడు అలాగే ప్రకృతి వైపరీత్యాల సమయాల్లో ఫైర్ సిబ్బంది అందరికీ గుర్తుకు వస్తారు. విపత్కర సమయాల్లో హుటాహుటిన సంఘటనా స్థలాలకు చేరుకుని మంటలను అదుపులోకి తీసుకురావడంతో పాటు ప్రమాదంలో చిక్కుకున్న వారిని రక్షించడం వంటి సేవలను ఫైర్ సిబ్బంది అందిస్తూ ఉంటారు. అయితే విపత్కర సమయాల్లో ఫైర్ సిబ్బంది కూడా అనేక ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా విద్యుత్ వైర్లతో పాటు విద్యుత్ స్తంభాలకు కట్టే ఇతర వైర్ల వల్ల అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు పెద్ద పెద్ద వీధుల్లో అగ్నిమాపక వాహనం అలవోకగా వెళ్తుంది. అదే చిన్న చిన్న సందులు వచ్చే సరికి వాహనాలు లోపలకు వెళ్లాలంటే ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆ సమయంలో వాటర్ పైప్‌లైన్ లింక్‌లను ఏర్పాటు చేసుకుంటూ ఎంత దూరమైనా వెళ్లి మంటలను అదుపులోకి తీసుకువస్తుంటారు. ఈ ప్రమాద సమయంలో వేగంగా వెళ్లేటప్పుడు కొన్ని కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ వైర్లు మరీ కిందకు వేలాడుతుంటాయి అటువంటి సమయంలో ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించాల్సి ఉంటుంది. విద్యుత్ వైర్లతో పాటు విద్యుత్ స్తంభాలకు జనరేటర్, నెట్, ఇతర వైర్లను కూడా కడుతుండడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో జనరేటర్, నెట్ వైర్లు కట్ చేసుకుంటూ వెళుతుంటారు. కానీ విద్యుత్ వైర్లు మాత్రం కట్ చేయడానికి ఉండదు. మళ్లీ విద్యుత్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చి ఆ ప్రాంతంలో విద్యుత్‌ను కట్ చేసిన తరువాత విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది. అప్పటికి జరగాల్సిన నష్టం మరింత పెరిగిపోతుంది. అయితే ఫైర్ నిబంధనలకు అనుగుణంగా విద్యుత్ స్తంభాలకు వైర్లు కట్టాల్సి ఉంటుంది. కానీ వీటిని పరిశీలించే నాథుడే లేకపోవడంతో ఇష్టానుసారం విద్యుత్ స్తంభాలకు ఇతర వైర్లను కడుతున్నారు.


అర్ధరాత్రి పట్టణ మెయిన్ రోడ్డులో విద్యుత్ వైర్ల కింద నుంచి మంటలు ఆర్పుతున్న ఫైర్ సిబ్బంది (ఫైల్)

జాగ్రత్తలు తీసుకోవాలి



2024–25 సంవత్సరంలో ఇప్పటి వరకూ 82 అగ్నిప్రమాదాలు జరిగాయి. వీటిలో ఎక్కువగా గడ్డివాములు దగ్ధం, గ్యాస్ లీకేజీ ప్రమాదాలే ఉన్నాయి. ప్రజలు అగ్నిప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. విద్యుత్ ప్లగ్‌బోర్డులో ఉండే సాకెట్‌లను వాటి పరిధికి మించి ప్లగ్‌లు పెట్టడం వల్ల బోర్డు కాలిపోయే ప్రమాదం ఉంటుంది. సేఫ్టీ కోసం డ్రమ్ముల్లో వాటర్‌ని నిల్వ చేసుకోవాలి. మా విధుల్లో ఒక్కో ప్రాంతంలో ఎలక్ట్రికల్ వైర్లు చాలా ఇబ్బందులకు గురి చేస్తుంటాయి. ఆ సమయంలో చాకచక్యంగా వెంటనే స్పందించి విధులు నిర్వర్తిస్తూ ఉంటాం.
– వై.జానకిరామ్, ఫైర్ ఆఫీసర్, పాలకొల్లు

డిమాండ్‌కే పరిమితమైన ఆచంట ఫైర్‌స్టేషన్

పాలకొల్లు అగ్నిమాపక శాఖ పరిధిలో పాలకొల్లు పట్టణం, మండలం, యలమంచిలి, పోడూరు, ఆచంట, పెనుగొండ మండలాలతో పాటు పెనుమంట్రలో కొన్ని గ్రామాలు ఉన్నాయి. ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఆచంట వెళ్లాలంటే దాదాపుగా పదిహేను కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సి ఉంటుంది. మండల కేంద్రం 15 కి.మీటర్లు ఉంటే ఆ మండలం చుట్టుపక్కల గ్రామాలకు ఇంకొంత దూరం వెళ్లాల్సి ఉంటుంది. జిల్లాలో మొత్తం నర్సాపురం, పాలకొల్లు, భీమవరం, ఆకివీడు, తాడేపల్లిగూడెం, తణుకు, అత్తిలి ప్రాంతాల్లో అగ్నిమాపక కేంద్రాలు ఉన్నాయి. వీటిలో భీమవరం, పాలకొల్లుకు డబుల్ యూనిట్ హోదా ఉంది. అంటే పాలకొల్లులో రెండు వెహికల్స్ ఉండాల్సి ఉండగా ఒక్కటే ఉంది. ఇక్కడ ఏర్పాటు చేయాల్సిన రెండో యూనిట్ ఆచంట నియోజకవర్గంలో ఏర్పాటుచేస్తే బాగుంటుందని అధికారులు ఆలోచనలో ఉన్నట్లు సమాచారం. ఆచంటలో ఏర్పాటు చేస్తే బాగుంటుందని ప్రజలు కూడా కోరుకుంటున్నారు. ఒక్కో స్టేషన్‌లో స్టేషన్ ఆఫీసర్ ఒకరు, లీడింగ్ ఫైర్ సిబ్బంది ముగ్గురు, డ్రైవర్, ఆపరేటర్స్ ముగ్గురు, ఫైర్‌మెన్‌లు ఎనిమిది మంది ఉండాలి. పాలకొల్లు డబుల్ యూనిట్ కావడంతో పై లెక్క ప్రకారం రెట్టింపు సిబ్బంది ఉండాలి. కానీ అందుకు అనుగుణంగా సిబ్బంది లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి.


విద్యుత్ స్తంభానికి వైర్లు ఎక్కువగా ఉండడంతో షార్ట్ సర్క్యూట్ అయ్యి మంటలు వస్తున్న దృశ్యం (ఫైల్)


పాలకొల్లులో ఉన్న అగ్నిమాపక కేంద్రం

ఆడపిల్లలు ఉన్నత చదువులు చదవాలి


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న డీఎస్పీ డాక్టర్ శ్రీవేద

నరసాపురం: ఆడపిల్లలు ఉన్నత చదువులు చదువుకుని అభివృద్ధిలోకి రావాలని నరసాపురం డీఎస్పీ డాక్టర్ శ్రీవేద సూచించారు. పట్టణంలో శ్రీసూర్యా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫేర్‌వెల్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. డిగ్రీ ఫైనల్ ఇయర్, జూనియర్ ఇంటర్ విద్యార్థులు ఈవేడుకలో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ శ్రీవేద మాట్లాడుతూ ఆడపిల్లల అభివృద్ధికి చదువే ముఖ్య ఆయుధమన్నారు. అనంతరం చదువులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కళాశాల కరస్పాండెంట్ ఘంటశాల బ్రహ్మాజీ, అకడమిక్ అడ్వైయిజర్ బి.రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామలింగేశ్వరుని హుండీ ఆదాయం రూ.9.56 లక్షలు

పెనుమంట్ర: మండలంలోని నత్తారామేశ్వరంలో ఉన్న ఉమా రామలింగేశ్వర స్వామికి మహాశివరాత్రి పర్వదినాన్ని పరిస్కరించుకొని వివిధ రూపాలలో రూ.9.56. లక్షల రూపాయలు ఆదాయం లభించినట్లు దేవస్థానం కార్యనిర్వహణ అధికారి యాళ్ల సూర్యనారాయణ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదలచేశారు. స్వామివారి హుండీ ఆదాయాన్ని శుక్రవారం ఆలయ ఆవరణలో లెక్కించామని వివరించారు. శీఘ్ర, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.2.48లక్షలు, అభిషేకం టికెట్లద్వారా రూ1.60లక్షలు, విరాళాల ద్వారా రూ. 95 వేలు, హుండీల ద్వారా రూ4.52 లక్షల రూపాయలు ఆదాయం లభించినట్లు తెలిపారు.

ఫొటో విధానాన్ని రద్దు చేయాలి

పెనుగొండ: ఉపాధి హామీ పథకంలో నిర్వహిస్తున్న పనులకు గానూ కార్మికులకు రెండు పూటలా ఫొటో తీసే విధానాన్ని రద్దు చేయాలని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘ జిల్లా కార్యదర్శి జక్కంశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం దేవలో మంచినీటి చెరువులో పూడికతీత పనులు నిర్వహిస్తున్న ఉపాధి కూలీలతో సంఘ నాయకులు సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ఆన్‌లైన్ ఫొటో విధానం కూలీలకు చాలా ఇబ్బందికరంగా ఉందన్నారు. పే స్లిప్పులు లేకపోవడంతో వేతనం ఎంత పడిందో తెలియడం లేదన్నారు. బ్యాంకుల కంటే పోస్టాఫీసుల ద్వారా వేతనాలు అందించే ఏర్పాటు చేయాలని కార్మికులు కోరుకుంటున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనం పెంచాలని డిమాండ్ చేశారు. గురువారం పని పూర్తయితన తరువాత అస్వస్థతకు గురై చనిపోయిన పిల్లి లక్ష్మీ కుటుంబానికి ప్రభుత్వం నుంచి తక్షణం రూ. 5 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి షేక్ పాదుషా, సిఐటియూ జిల్లా సహాయ కార్యదర్శి సూర్నిడి వెంకటేశ్వరరావు, సర్పంచ్ నల్లూరి సత్యనారాయణ, మామిడిశెట్టి శ్రీదేవి, పి.లలిత పాల్గొన్నారు.


దేవలో ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు

చెత్త సేకరణపై చిత్తశుద్ధి ఏది?

మున్సిపల్ సమావేశంలో కౌన్సిలర్ల ధ్వజం

నరసాపురం: నరసాపురం మున్సిపాలిటీలో చెత్త సేకరణపై అధికారులకు చిత్తశుద్ధిలేదని కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. పట్టణంలో ఏ రోడ్డు పక్క చూసినా చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు కేసరి గంగరాజు, వన్నెంరెడ్డి శ్రీనివాస్‌లు పట్టణంలో చెత్త సేకరణ చేయడంలేదని ప్రశ్నించారు. దీనికి కమిషనర్ సమాధానం ఇస్తూ గత ప్రభుత్వ హయాంలో ప్రజల నుంచి కొంత మొత్తం సేకరించి చెత్త వాహనాల నిర్వహణకు ఇచ్చే వాళ్లమని, ప్రభుత్వం మారిన తరువాత ఆ విధానం రద్దయ్యిందని చెప్పారు. ఇప్పుడు చెత్త వాహనాలకు రూ.57 లక్షలు బాకీ పడటంతో వారు వాహనాలు నిలిపేశారని చెప్పారు. మున్సిపాలిటీ సొమ్ము చెల్లిస్తేనే వాహనాలు అందుబాటులోకి వస్తాయన్నారు. దీనికి కో–ఆప్షన్ సభ్యుడు వైకేఎస్ మాట్లాడుతూ ప్రత్యామ్నాయ మార్గం చూడాలని, మున్సిపల్ జనరల్ ఫండ్స్ నుంచి చెల్లించే అలవాటు చేయకూడదని సూచించారు. అత్యంత ప్రాధాన్యమైన చెత్త సేకరణ అంశంలో అశ్రద్ధ కూడదని వైస్ చైర్‌పర్సన్ కామన నాగిని, సఖినేటిపల్లి సురేష్, కోటిపల్లి సురేష్ సూచించారు. అదనంగా ట్రాక్టర్లు పెట్టించే ఏర్పాట్లు చేస్తామని చైర్‌పర్సన్ హామీ ఇవ్వడంతో వివాదం సర్దుమణిగింది.



సమావేశంలో మెప్మా ఉద్యోగుల తీరును ప్రశ్నిస్తున్న కౌన్సిలర్లు, మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ

మెప్మా ఉద్యోగుల లైంగిక వేధింపులు

మున్సిపాలిటీలో ఇద్దరు మెప్మా ఉద్యోగులు ఆర్పీల విషయంలో లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారని జనసేన 22వవార్డు కౌన్సిలర్ సురేష్ చేసిన ఆరోపణలతో సమావేశంలో కలకలం రేగింది. ఓ ఆర్పీ ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. తమకు ఎలాంటి రాతపూర్వక ఫిర్యాదు రాలేదని కమిషనర్ అంజయ్య చెప్పడాన్ని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ అడిదల శ్యామల, కామన నాగిని, మరో వైస్ చైర్మన్ కొత్తపల్లి నాని తప్పుబట్టారు. ఇది సున్నితమైన అంశమని, నిజమైతే దుర్మార్గమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. రాతపూర్వకంగా ఫిర్యాదు ఇవ్వకపోయినా దర్యాప్తు చేయించాలని సూచించారు. వైకేఎస్ మాట్లాడుతూ ఈ ఇద్దరు ఉద్యోగులపై పోలీసులకు ఫిర్యాదు చేయిస్తే సమస్య తీరిపోతుందని అన్నారు. దీనిపై చైర్‌పర్సన్ మాట్లాడుతూ ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటానన్నారు. విచారణ జరిపించి తానే పోలీసుకు ఫిర్యాదు చేస్తానన్నారు.

పుష్కరాల అభివృద్ధిపై ప్రతిపాదనలు ఏవి?

మరో రెండేళ్లలో గోదావరి పుష్కరాలు సమీపిస్తున్నా ఇప్పటి వరకూ మున్సిపాలిటీ నుంచి అధికారులు అభివృద్ధి పనులపై ప్రభుత్వానికి ఎలాంటి ప్రతిపాదనలు పంపకపోవడం దారుణమని కో–ఆప్షన్ సభ్యుడు వైకేఎస్ మండిపడ్డారు. ఉమ్మడి జిల్లాలో కొవ్వూరు తరువాత నరసాపురంలో లక్షల్లో భక్తులు స్నానాలు చేస్తారన్నారు. గత పుష్కరాల సమయంలో ప్రభుత్వాలు నిధులు పెద్ద ఎత్తున ఇవ్వడంతో అభివృద్ధి పనులు రిగాయన్నారు. ఇప్పటికైనా అధికారులు మొద్దు నిద్ర వీడి ఎక్కువ మొత్తంలో నిధులు ప్రభుత్వం నుంచి రాబట్టగలిగితే శాశ్వత అభివృద్ధి పనులు చేసుకునే వీలుంటుందని చెప్పారు. కార్యక్రమంలో సభ్యులు బొంతు రాజశేఖర్, కావలి రామసీత, సోమరాజు ధుర్గాభవానీ, మల్లాడి శేషవేణి, ద్వారా గంగాభవానీ, పతివాడ పద్మ తదితరులు పాల్గొన్నారు.

భవనము అద్దెకు కావలెను

రాష్ట్రంలో పేరెన్నికగన్న కాకినాడ వారి ఆదిత్య విద్యాసంస్థ ఈక్రింది ప్రాంతాలలో పాఠశాలలు ప్రారంభించుటకు తగిన వసతులుగల బిల్డింగ్, ఆటస్థలముతో అద్దెకు కావలెను. సిద్ధంగా వున్న లేదా కట్టించి ఇచ్చుటకు ఆసక్తి వున్నవారు సంప్రదించండి.

✦ కొవ్వూరు ✦ తణుకు ✦ గణపవరం
✦ ఏలూరు ✦ జంగారెడ్డి గూడెం

సుమారు 15000 నుండి 20000 చ॥అ॥వైశాల్యం గల భవనం కావలెను

E-mail: adityaschools@aditya.ac.in

Cell: 9154162537, 9705576667

సమయానుగుణంగా కుళాయి నీరు సరఫరా చేయాలి


పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం ఇస్తున్న ఎంపీటీసీ సభ్యురాలు దేగల సూర్యప్రభ

యలమంచిలి: మేడపాడు గ్రామంలో పంచాయతీ ద్వారా సరఫర చేస్తున్న కుళాయి నీరు సమయం ప్రకారం ఇవ్వాలని గ్రామానికి చెందిన మహిళలతో కలసి ఎంపీటీసీ సభ్యురాలు డేగల సూర్యప్రభ శుక్రవారం పంచాయతీ కార్యదర్శి రామారావుకు వినతిపత్రం ఇచ్చారు. ముఖ్యంగా గ్రామంలోని ప్రధాన ప్రాంతాలైన ముద్దల వారి వీధి, ఇందిరమ్మ కాలనీ, గరవు ప్రాంతంలో ప్రజలకు సరిపడినంతా నీరు రావడం లేదని ఆమె ఆరోపించారు. గతంలో పంచాయతీ పాలకవర్గం దృష్టికి ఈ సమస్య తీసుకువచ్చిన స్పందన లేదన్నారు. ఇప్పుడు ప్రజలే పంచాయతీకి వచ్చి అడిగే పరిస్థితి వచ్చిందన్నారు. వచ్చే వేసవిలో మరింత నీటి ఎద్దడి పరిస్థితితులు వచ్చే అవకాశం ఉన్నందున, సరైన ప్రణాళిక వేసుకుని ప్రజలకు సమయ ప్రకారం సరిపడినంత నీరు ఇవ్వాలని ఆమె కోరారు.

తాటాకిల్లు దగ్ధం

వీరవాసరం: రాయకుదురు గుడాల వారి వీధిలో శుక్రవారం ఉదయం తాటాకు ఇల్లు దగ్ధమైంది. గ్రామానికి చెందిన తోట రాంపండు, గనీపిరెడ్డి అమ్మలు కుటుంబాల వారు రెండు పోర్షన్ల తాటాకు ఇంట్లో నివాసం ఉంటున్నారు. శుక్రవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో నిప్పులు చెలరేగి తాటాకు ఇంటికి నిప్పులు చెలరేగాయి. ఆ సమయంలో ఇంట్లో మగవారు ఎవరూ లేకపోవడంతో మహిళలు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ బయటకు పరుగులు తీశారు. అప్పటికే మంటలు వ్యాపించి తాటాకిల్లు పూర్తిగా దగ్ధమైంది. పాలకొల్లుకు చెందిన అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఇంట్లో ఉన్న బట్టలు, నగలు, డబ్బు అంతా అగ్నికి ఆహుతి అయిపోయిందని సుమారు రూ.10 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. ఘటన ప్రాంతాన్ని రెవెన్యూ అధికారులు సందర్శించి విచారణ చేసి బాధితులకు తాత్కాలిక సహాయం అందజేశారు.

శ్రీరాంపురంలో పట్టపగలు చోరీ

భీమవరం (ప్రకాశంచౌక్): భీమవరం శ్రీరాంపురంలో నెలపల్లి శ్రీనివాస్ ఇంటిలో శుక్రవారం మధ్యాహ్నం దొంగతనం జరిగింది. టూ టౌన్ ఎస్సై రెహమాన్ తెలిపిన వివరాల ప్రకారం బాధితులు శుక్రవారం ఇంటికి తాళం వేసి బయటకి వెళ్లి వచ్చేసరికి తాళాలు పగలగొట్టి ఇంట్లోని 14 గ్రాముల బంగారం, పదిహేను వేల నగదు చోరీకి గురైంది. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

తేనెటీగల పెంపకంపై శిక్షణ

ఉండి: ఎన్నార్పీ అగ్రహారంలోని కృషీ విజ్ఞాన కేంద్రంలో శాస్త్రీయ పద్ధతిలో తేనెటీగల పెంపకంపై శనివారం నుంచి శుక్రవారం వరకు శిక్షణ ఇస్తున్నట్లు ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎన్ మల్లికార్జునరావు తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. 25 మంది యువతకు శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు.

ఘనంగా టైలర్స్ దినోత్సవం

పెనుగొండ: టైలర్స్ డే వేడుకలు శుక్రవారం ఆచంట మండలంలో ఆచంట, కొడమంచిలి, పెనుగొండ మండలంలో ఆచంటలో యూనియన్ అధ్యక్షుడు బాలం నాగేశ్వరరావు, కొడమంచిలిలో పోలిశెట్టి హరి అధ్యక్షతన విలియం హో చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పెనుగొండ సమావేశం నిర్వహించి సీనియర్ టైలర్లను సత్కరించారు. కార్యక్రమంలో కుడిపూడి సత్యనారాయణ, మాముదూరి నాగేశ్వరరావు, మానేపల్లి నాగు, కడలి యుగంధర్ పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: తూర్పుతాళ్లు వాసవిక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం తూర్పుతాళ్లు సెంటర్లో టైలర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట విలియమ్స్ హో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన సభకు క్లబ్ అధ్యక్షులు కంచర్ల సత్యనారాయణమూర్తి (సోని) మాట్లాడుతూ పేదవారైన టైలర్స్ సంక్షేమానికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో చామకూరిపాలెం గ్రామానికి చెందిన టైలర్ బొక్కా సత్యనారాయణను ఘనంగా సత్కరించారు. శిరం శ్రీను, లక్కింశెట్టి కృష్ణమూర్తి, వంకా యల శ్యామల, కోట్ల సుధాకర్, శిరం పెద్దిరాజు పాల్గొన్నారు.


ఆచంటలో విలియం హో చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న టైలర్స్

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

TO-LET

Suitable for Nbfc and Banking Narkadamilli Complex gandhi street Contact : 9640833999. [HA-09195]

PLOT FOR SALE

100 చ॥గజాలు 1,50,000/- మాత్రమే 10 ఎర్రచందనం మొక్కలతో అద్దంకి దగ్గరలో పూర్తి డవలప్‌మెంట్స్, స్పాట్ రిజిస్ట్రేషన్. ఇన్‌స్టాల్‌మెంట్ సౌకర్యం కూడా కలదు ✆ 8985139888 [B-1266940]

REAL ESTATE

తణుకు బైపాస్, చివటం రోడ్ 290 Yds. సైట్ & హౌస్. నార్త్ ఈస్ట్ కార్నర్, ఈస్ట్ ఫేసింగ్, 80 Ft. రోడ్, కమర్షియల్ / హౌస్ యూజ్. ఫోన్ : 96770 65411, 91008 33357 [SCA25001715]

Services

GOLD FINANCE

బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299 [B-2602]

Wanted

భీమవరంలోని ప్రముఖ ఆక్వా కంపెనీ నందు పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. సంప్రదించండి: 9825815479. [NA-11242]

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15 వేలు - 40వేలు,ఫ్రీ రూం+భోజనం. HYD. 9347197693 [HA-99983]

త్రినేత్ర హోంకేర్‌నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటి పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి+భోజనం. జీ :18K. , Ph : 8520980099, 8520874499 [HA-1902]

గమనిక

సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సైన్స్ ప్రాజెక్టులతో విజ్ఞానం మెరుగు


పాలకొల్లు సెంట్రల్: డీఎన్నార్ మహిళా కళాశాలలో సైన్స్ ప్రాజెక్టులను పరిశీలిస్తున్న అధ్యాపకులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక దాసరి నారాయణరావు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో కళాశాల సైన్స్ విభాగం, నెహ్రూ యువ కేంద్రం జిల్లా సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ శోభారాణి మాట్లాడుతూ విద్యార్థుల్లో విజ్ఞానం సైన్స్ ప్రాజెక్టులతో మెరుగుపడుతుందన్నారు. కార్యక్రమంలో సైన్స్ అధ్యాపకులు మణిమాల, శ్రీసంధ్య, నెహ్రూ కేంద్రం సభ్యుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక జీవీఎస్‌వీఆర్ఎం మునిసిపల్ ప్రాథమిక పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ గుమ్మళ్ల వీరాస్వామి విద్యార్థులు తయారు చేసిన పలు ప్రాజెక్టులను పరిశీలించారు. కార్యక్రమంలో జగ్గురోతు స్వరూప్, హెచ్‌ఎం రాయపూడి భవానీప్రసాద్ పాల్గొన్నారు. అలాగే స్థానిక బీఆర్ఆర్ అండ్ జీకేఆర్ చాంబర్స్ డిగ్రీ, పీజీ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చాంబర్స్ ఎడ్యుకేషన్ అకాడమిక్ అడ్వైజర్ ఏబీఎస్ మూర్తి సీవీ రామన్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహరావు, సెక్రటరీ కెవి సీతారామరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ఏఎస్ఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ టి.రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో సైన్స్ దినోత్సవం నిర్వహించారు.

నరసాపురంలో..

నరసాపురం రూరల్: విద్యార్థులకు ప్రయోగాత్మకమైన బోధనకు విజ్ఞాన ప్రదర్శనలు ఎంతగానో దోహదపడుతాయని హెచ్‌ఎం కె.శ్రీనివాసు అన్నారు. శుక్రవారం మండలంలోని యర్రంశెట్టివారిపాలెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సైన్స్ దినోత్సవాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సైన్స్ నమూనా ప్రదర్శనలు పరిశీలించి, అభినందించారు. కార్యక్రమంలో తొలుత ఇటీవల నరసాపురం జోన్ లెవెల్‌లో నిర్వహించిన స్పోర్ట్స్, గేమ్స్ పోటీల్లో వాలీబాల్‌లో ప్రథమ బహుమతి, కబడ్డీ, పరుగు పందెం, డిస్కత్రో, షార్ట్‌పుల్, కో–కో తదితర విభా గాల్లో ద్వితీయ స్థానం సాధించిన విద్యార్థులను అభినందించారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

నరసాపురం డివిజన్
✆ 95055 07552 (పాలకొల్లు)
✆ 90102 23729 (ఆచంట)
✆ 95055 07552 (నరసాపురం)

Office mail : tpgadvt@gmail.com